# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 148
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
మార్చి 06, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## వివేకవంతుడు..
## వెంకట్ రెడ్డి

- పనికే మొదటి ప్రాధాన్యం
- ఉద్యోగులకు స్ఫూర్తి ప్రదాత
- పేద ప్రజలకు భరోసా
- ఉత్తమ సేవలకు వరించిన అవార్డులు

7లో..

# హలో పద్మశాలి
# చలో హైదరాబాద్

- ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 9న మహాసభ
- వేలాదిగా తరలివచ్చేందుకు సిద్ధపడుతున్న కులస్తులు
- గ్రామాల వారీగా ఏర్పాట్లు
- సంఘటితం చేస్తున్న జిల్లా, మండల శాఖలు

పద్మశాలీలు ఐక్యతను చాటేందుకు మరోసారి సిద్ధమవుతున్నారు. వరంగల్ లో నిర్వహించిన బీసీ గర్జన ద్వారా తమ సత్తా చాటిన పద్మశాలీలు ఈనెల 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారు. 'న భూతో..న భవిష్యత్' అన్న రీతిలో జరిపేందుకు కదంతొక్కుతున్నారు. సభ సక్సెస్ చేయడం ద్వారా పద్మశాలీల సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇంటికి ఒక్కరు చొప్పున కదిలేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అన్ని మండలాలు, గ్రామాల్లోని పద్మశాలీలను సంఘటితం చేసేలా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించడంతోపాటు ప్రధాన కూడళ్లలో వాటిని ప్రదర్శిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ సభకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పద్మశాలీలంతా కదలి రావాలంటూ పిలుపునిస్తున్నారు. సభ సక్సెస్ చేసేందుకు కుల పెద్దలు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. పద్మశాలీలను పెద్దఎత్తున హైదరాబాద్ కు తరలించేందుకు గ్రామాల వారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. –వరంగల్ వాయిస్ ప్రతినిధి








## ఒలంపియాడ్ విజేతలకు శుభాకాంక్షలు

### ఫలితాలను విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ

ఎస్సార్ఎఫ్ అబ్దుల్ కలామ్ ఒలంపియాడ్ ఫలితాలను మంత్రి కొండా సురేఖ హైదరాబాదులోని తన నివాసంలో గురువారం విడుదల చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్సార్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఒలంపియాడ్ పరీక్షలు భవిష్యత్ పరీక్షలకు కొలమానంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా మీడియా కో–ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ సెక్రటరీ తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

## నోరు బాగుంటేనే
## ఆరోగ్యం బాగుంటుంది

- నోటి పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా 2కే రన్




8లో..

Pradhan Mantri SCHOOLS for Rising India

8లో..

## ప్రభుత్వ స్కూల్స్..
## ఇక పీఎంశ్రీ

- కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రతి స్కూల్ కు 25 ట్యాబ్ లు
- తద్వారా మెరుగైన విద్య
- సత్ఫలితాలిస్తున్న నూతన పథకం



# హలో పద్మశాలి.. చలో హైదరాబాద్

- ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 9న మహాసభ
- వేలాదిగా తరలివచ్చేందుకు సిద్ధపడుతున్న కులస్తులు
- గ్రామాల వారీగా ఏర్పాట్లు
- సంఘటితం చేస్తున్న జిల్లా, మండల శాఖలు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** పద్మశాలీలు తమ ఐక్యతను చాటేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు మండలాలు, గ్రామాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న పద్మశాలీ మహాసభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తున్నారు. సభ సక్సెస్ చేయడంతోపాటు పద్మశాలీల ఐక్యతను చాటడంద్వారా ఒనగూరే ప్రయోజనాలను అందరికీ తెలియజేస్తున్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమరపు మురళి, ఉపాధ్యక్షులు మాచర్ల రాంచంద్ర రావు, గుండు ప్రభాకర్, కోశాధికారి కొక్కుల దేవేందర్, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు ఆడెపు రవీందర్, బచ్చు ఆనందం, ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయ కర్త వద్నాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజ్ గోపాల్ తదితరులు సభను విజయవంతం చేసేందుకు కంకనబద్ధులై పనిచేస్తున్నారు.

### మనమెక్కడ..?

పద్మశాలీలకు రాజకీయ ప్రాబల్యం రోజు రోజుకూ తగ్గిపోతూ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వారిని చైతన్యం చేయడమే లక్ష్యంగా మహాసభ నిర్వహనకు శ్రీకారం చుట్టారు. నేటి సమాజంలో మన పరిస్థితి ఏమిటి..మన స్థానమెక్కడ..మన హక్కులేంటీ తదితర ప్రశ్నలకు ఈ మహా సభ ద్వారా పరిష్కారాలు కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నారు. మేధావులు, విజ్ఞులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు, మహాసభలు నిర్వహించడం ద్వారా చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు ఉజ్వల భవిష్యత్ కు బాటలు పడుతున్నాయి.

### 1921లోనే పద్మశాలి సంఘం స్థాపన..

ప్రజలకు వాక్ స్వాతంత్రం, సామాజిక స్వాతంత్రం లేని నిరంకుశ పరిపాలనలోనే పద్మశాలి పెద్దలు ధైర్య సాహసాలతో 1921లోనే అఖిల భారత పద్మశాలి సంఘాన్ని స్థాపించారు. ఆ కాలంలోనే రాజులకు, పెత్తందార్లకు, పెట్టుబడి దారుల బెదిరింపులకు ఏమాత్రం భయపడకుండా సంఘం సమావేశాలు నిర్వహించడం సాధారణ విషయం కాదు. ఎన్ని అవరోదాలు, ఆటంకాలు, ఆటుపోట్లు ఎదురైనా భయపడకుండా సమాజ శ్రేయస్సుకోసం అఖిల భారత పద్మశాలి సంఘం విశేష కృషి చేసింది. అందుకు నీతి, నిజాయితీ, పట్టుదల కలిగిన నాయకత్వమే ప్రధాన కారణంగా ఇప్పటికీ చెప్పుకుంటారు.

## మహా సభను విజయవంతం చేద్దాం..

**- చిలుక నర్సప్ప పద్మశాలి**



ఈనెల 9న నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయడానికి పద్మశాలి సమాజంలోని వివిధ రంగాల్లో ఉన్న కులబాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని పద్మకులరత్న, అఖిల భారత పద్మశాలి సంఘం ధార్మిక విభాగం కార్యదర్శి చిలుక నర్సప్ప పద్మశాలి పిలుపునిచ్చారు. పద్మశాలీల సమస్యలు, చేనేత రంగం, వృత్తుల సమస్యల పరిష్కారంతోపాటు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశన సాధనకు మనమంతా ఐక్యతతో కదం తొక్కాలన్నారు. మనకు రావాల్సిన సబ్సిడీలు, మన వాటాలకోసం చేనేత కార్మికులు సమన్వయంతో హలో పద్మశాలి..చలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు.





## సీఎంకు ఆహ్వానం

నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించనున్న పద్మశాలి మహాసభకు ముఖ్య అతిథిగా రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని సీఎం కార్యాలయంలో రేవంత్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సభకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘా అధ్యక్షుడు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక భవన స్థలంలో రీ సర్వే..

**భూ పరిరక్షణ జేఏసీ ప్రతినిధులతో భేటీ**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆజంజాహి మిల్లు భూముల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక భవన స్థలం మ్యుటేషన్ రద్దు చేయడంతోపాటు డీడీ సర్వే నిర్వహించాలంటూ జిల్లా కలెక్టర్ ను కలిసి మరోమారు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఏడీ దేవరాజ్, డీఏ భుజంగరావు, సర్వేయర్ సందీప్ గురువారం రీ సర్వే నిర్వహించారు. అందుబాటులో ఉన్నటువంటి ఆజంజహి కార్మిక భవన భూ పరిరక్షణ జేఏసీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. భూమికి సంబంధించిన వివరాలను సేకరించారు. కార్మికులకు అన్యాయం జరగకుండా నిజం నిర్భయంగా తెలుపాలన్నారు. అయితే కార్మికులు, జేఏసీ ప్రతినిధులు మాత్రం ఏడీ సర్వే కాకుండా డీడీ సర్వే చేయాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలతోనే సర్వేకు వచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమములో గంగుల దయాకర్, ఆకెన వేంకటేశ్వర్లు, పెరుమాళ్ళ లక్ష్మణ్, డాక్టర్ కొనతం కృష్ణ, ఇనుముల శ్రీనివాస్, ఆరేల్లి కృష్ణ, జన్ను రమేష్, కోమాకుల నాగరాజు, భాస్కర్ తోపాటు కార్మికులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో ధర్మారంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సంబురాలు జరిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన, గైనకాలజిస్ట్ డాక్టర్ కూరపాటి రాధిక, సైకియాట్రిస్ట్ డాక్టర్ రాధిక, అవయవదానానికి స్ఫూర్తిగా నిలిచిన మల్లారెడ్డి, బీజేపీకి కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సీనియర్ నాయకురాలు తక్కలపల్లి శ్రీదేవి, మంజులా రెడ్డి, కృష్ణవేణి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, పార్టీ మహిళా కార్యకర్తలు, మహిళామణులు పాల్గొన్నారు.



## 15 నుంచి ఒంటిపూట బడులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూళ్లు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 23 వరకు ఇలాగే స్కూళ్ల టైమింగ్స్ కొనసాగుతాయి. టెన్త్ పరీక్షలు జరిగే స్కూళ్లల్లో మాత్రం మధ్యాహ్నం పూట క్లాసులు జరుగుతాయి. అటు ఎండల తీవ్రత దృష్ట్యా ఈ నెల 15కు ముందే ఒంటిపూట బడులు నిర్వహించాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, మార్చి 06, 2025

# వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం

## ● రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ వరంగల్, హనుమకొండ జిల్లాల సమీక్షా సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి కార్యాలయంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఎం.అవినాష్, గోపు సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఫార్మసిస్ట్స్ ముఖ్య మైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఫార్మసిస్ట్స్ ఎదుర్కొంటున్న అన్నీ సమస్యలు పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్స్ పాత్ర చాలా కీలకమైందని, పేషంట్ కు వైద్యుడికి మధ్య వారధి లాంటివారని కొనియాడారు. రాష్ట్ర ఫార్మసిస్ట్ ల అన్నీ సమస్యలు పరిష్కారం కోసం త్వరలోనే రాష్ట్ర ఉన్నతాధికారులను, హెల్త్ మినిస్టర్ తో కూడా మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో ఫార్మసిస్ట్ లకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఫార్మసీ ఆఫీసర్ జీఓ వచ్చిన వెంటనే టీజీపీఏ ఆధ్వర్యంలో త్వరలోనే అన్ని జిల్లాల ఫార్మసిస్ట్ లతో హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో చాలా పెద్ద ప్రోగ్రాం ఏర్పాటు చేయబోతున్నామని, ఆ ప్రోగ్రాంకు గౌరవ హెల్త్ మినిస్టర్, ఇతర మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆఫ్ హెల్త్, డీహెచ్, డీఎంఈ, వైద్య విధాన పరిషత్ కమిషనర్, ఎండీ, టీజీఎంఎస్ఐడీసీ, ఇతర ఉన్నాతాదికారులను ఆహ్వానించాలని అనుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నేరుగా మన సమస్యలు అన్నింటిని తెలియజేయడం వల్ల అన్ని సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారమయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ఫార్మసిస్ట్స్, వి.రాజేందర్, విజయ లక్ష్మి, రత్న ప్రభ, అరుణ కుమారి, సంతోష్, జ్యోతి, సృజన, స్వరూప రాణి, సరళా రాణి, అన్వేష్, సతీష్, అనిత, విజేత, రంగారావు, అనూష, లీలా రాణి, జ్యోత్స్న, జ్యోతి, అనిత, అనిల్, రాజేశ్వరి మిగితా ఫార్మసిస్ట్స్ అందరూ పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి కూతురు వివాహమహోత్సవా వేడుకలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఝాన్సీ రెడ్డి వెంట మండల అధ్యక్షులు ఎస్ సంతోష్, మేకల కుమార్, తొర్రూరు టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్, గంజి ప్రసాద్ రెడ్డి, విజయ పాల్ రెడ్డి, దొంగరి శంకర్, మునుగేటి గిరిధర్ తదితరులు, ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పీఆర్టీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత అరుణ–శ్రీహరి దంపతుల పుత్రుడు శ్రీరాజ్–సాయి ప్రియల వివాహం వజ్ర గార్డెన్ లో గురువారం వైభవంగా జరిగింది. ఈ వివాహా మహోత్సవానికి తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు వల్లాల వెంకట రమణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు చల్లా రాజు రెడ్డి, వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువజనోత్సవాల్లో పాల్గొనాలి

## ➲ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లాలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల, బొల్లికుంటలో ఈనెల 11వ తేదీన నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జిల్లాలోని యువతీ, యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశంపై యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సంస్కృతిక జానపద నృత్యం (గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ (గ్రూప్ మరియు వ్యక్తిగత) పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదన్నారు. ఉత్సాహవంతులైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ సెల్ ఫోన్ లేదా వారు తెచ్చుకున్న కెమెరాలతో పోటీ ప్రదేశంలో ఇచ్చిన థీమ్స్ ని ఫొటోలు తీసి దాని లోని సారాంశాన్ని వివరించాల్సి ఉంటుందన్నారు. గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలన్నారు. సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా ఐదుగురు మాత్రమే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతితోపాటు ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన జిల్లాలోని యువజన సంఘాలు, కళాశాల విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు 7675824707, 9573393831 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. లేదా https://docs.google.com/forms/d/e/1FAIpQLSd7WM8la0NkK8XY mejH-PamH0g2ay33dBxO5eiJPzlqX-Yv1w/viewform?uspలో రిజిస్టర్ కావాల్సిందిగా ప్రకటన లో కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పోలా నటరాజ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని కొత్తవాడ బ్యాంక్ కాలనీలోని ఇన్నర్ వీల్ క్లబ్ లో తన బాల్య స్నేహితుడు గోపి (న్యూస్ పేపర్, బుక్ స్టాల్ చౌరస్తా ) పుత్రిక అలేఖ్య వివాహ మహోత్సవ కార్యక్రమానికి డాక్టర్ పోలా నటరాజ్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా, ప్రజా వ్యతిరేక విధానాల్ని నిరసిద్దాం

## ● ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నేత నేదునూరి జ్యోతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి వివక్షత దోపిడీ అణిచివేతల నుంచి విముక్తి సాధించి సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం దక్కాలనే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆవిర్భావం ఏర్పడిందని భారత మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో మంచాల రమా దేవి అధ్యక్షతన హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన మహిళా సదస్సులో ముఖ్య అతిథిగా నేదునూరి జ్యోతి పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మాల పేరుతో అనాదిగా మహిళలపై ఆంక్షలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో సహితం కుల, లింగ వివక్షత, మూఢనమ్మకాలు, అవిద్య, అనాచారాలు కొనసాగడానికి నిరసిస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామాజిక ఉత్పత్తిలో సంస్కృతిలో మొదటి నుంచి స్త్రీల శ్రమకు బలమైన పాత్ర ఉంటూ వచ్చిందన్నారు. మానవ సమాజం వేట ఆహార సేకరణ దశ నుంచి వ్యవసాయ దశకు మారే క్రమంలో శ్రమ రూపంలో కూడా మార్పు వచ్చి స్త్రీలను ఇంటికి వంటకు పరిమితం చేసి శ్రమ దోపిడీకి గురి చేయడం జరుగుతున్నదని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, మహిళలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామిక పద్ధతిలో పోరాటాలని కొనసాగిస్తూ అనేక చట్టాల్ని హక్కుల్ని సాధించుకోవడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం అందించిన ఘన విజయమన్నారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర పాలకులు బడ్జెట్ లో సగభాగం కేటాయించి మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. చట్ట సభలలో 50 శాతం మహిళా రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం మహిళా మంత్రిత్వ శాఖకు అధిక నిధులు కేటాయింపు చేయాలని, అప్పుడే స్త్రీ సాధికారికకు సమానత్వానికి పునాది పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు గ్యారెంటీల పేరుతో వరాలు కురిపించారని, ఓట్ల పంట పండించుకున్నారు. కానీ, ఇప్పటికీ హామీల అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలకు నెలకు రూ. 2500, పెండ్లికి తులం బంగారం లాంటి వెంటనే అమలు చేయాలన్నారు. ఉచిత మహిళా బస్సు ప్రయాణం మంచిదే కానీ ఆ బస్సు అసెంబ్లీ వరకు, ఎమ్మెల్సీల నియామకం వరకు నడిపించాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారని, దీనిని స్వాగతిస్తున్నామని, కానీ పక్షపాతం లేకుండా అర్హులకు అందించాలని పేర్కొన్నారు. భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి మాట్లాడుతూ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళ లోకం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం చేసిన పాలకులు డీలిమిటేషన్ పేరుతో వాయిదా వేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. తక్షణమే 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రే భిక్షపతి మాట్లాడుతూ మహిళా సమఖ్య నిర్వహించే పోరాటాలకు పార్టీ నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమళ్ల దీన, తిరుమల, రమ, అంబాలా లక్ష్మి, పుష్ప, వేముల లక్ష్మి, కొమురమ్మ, రాధా, విజయ, లావణ్య, మేరీ పాల్గొన్నారు.

# రేకుల షెడ్డుకు నగదు అందజేత



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రేకుల షెడ్డు వేయడానికి జలాశయ బోర్ వెల్స్ నిర్వాహకులు తోలుపునూరి భరణి– ధనరాజ్ దంపతులు విరాళాన్ని అందజేశారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధనకు రూ.10,116 అందించారు. ఆలయ పూజారి మునునూరి నరేష్ ధనరాజ్–భరణి దంపతులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, పాండవుల భద్రయ్య, మాదాసు మొగిలి, బటిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డీఈవోలకు కనీస వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నేషనల్ హెల్త్ మిషన్ లో ఆల్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలు చెల్లించటం అన్యాయమని, డిగ్రీలు పాసై ఉద్యోగ అర్హత పొంది డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నికైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.22,750 జీతం రావలసి ఉండగా వారికి కేవలం రూ.15 వేల జీతం మాత్రమే చెల్లించటం ఎన్ హెచ్ ఎం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నేడు ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల ధర్నా కోఠిలోని ఎన్ హెచ్ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగింది. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ పీ హెచ్ సీలో ఉదయం నుంచి సాయంత్రం వరకు



ఉండి అన్ని ఆన్ లైన్ల వర్కులను చేయటం జరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న గతంలో జీవో నెంబర్.510లో గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వమైన కనీస వేతనాల జీవో అయినటువంటి 60ని అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు తెలియజేశారు. ఈ స్కీంలో కొద్ది మంది ఉద్యోగులకు గతంలో అన్యాయం జరిగిందని, అనేక సందర్భాలలో అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ వారి జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని, ఉన్నత విద్య చదివినటువంటి డీఈవోలు కేవలం రూ.15 వేల రూపాయలకు ఉద్యోగం చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలని వారు పేర్కొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్.వీ. కర్ణన్ ని కలిసి ఉద్యోగుల సమస్యలపై విచారించి వీరి జీతాల పెంపుదలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వీ కర్ణన్ స్పందిస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఫైల్ పంపిస్తానని యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, రాష్ట్ర నాయకులు బత్తుల రాఘవేంద్ర, అఖిల్ గౌడ్, వంగ స్వాతి, ప్రవీణ్, శ్రీదేవి, సౌజన్య, శ్రీకాంత్, ఇమ్రాన్, సౌమిత్రి, ప్రవీణ, సిద్దు, గౌతమి, సునీత, నాగార్జున, రాజశేఖర్, అనిత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఉన్నారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలి

◆ **వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసులు ఉన్నారు.. మనకు సాయం చేస్తారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఏ విధమైన విధులు నిర్వహిస్తున్నారని పోలీస్



కమిషనర్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిస్కరించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్లడం చేయాలన్నారు. ఏదైనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్దీకరించాలన్నారు. ఫిర్యాదుదారుల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు తక్షణమే విడుదల చేయాలి

■ **కేయూ వీసీ బిల్డింగ్ ఎదుట పీడీఎస్ యూ ధర్నా**

■ **వీసీ ఆచార్య కె.ప్రతాపరెడ్డికి వినతిపత్రం**




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కోర్సుల డిగ్రీ మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా.. వర్సిటీ పరిధిలోని 117 ప్రైవేట్ కళాశాలల ఫలితాలు నిలిపివేయడాన్ని నిరసిస్తూ ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ (పి.డి.ఎస్.యు) కాకతీయ విశ్వవిద్యాలయం కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వీసీ బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహించడంతో పాటు కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బి.బాల కృష్ణ, ప్రధానకార్యదర్శి వి.కావ్యలు మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి డీన్ అకాడమిక్ ఆడిట్ కు బకాయిలు చెల్లించకపోవడం వల్లే ఫలితాలు నిలిపివేశామని యూనివర్సిటీ అధికారులు తెలపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కేయూ పరిధిలో 304 డిగ్రీ కళాశాలలు ఉంటే వాటిలో బకాయిలు చెల్లించని 117 కళాశాల విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలు నిలిపివేయడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇతర కళాశాలల విద్యార్థులు ఫలితాలు చూసుకొని సంతోషం వ్యక్తం చేస్తుండగా.. ఫలితాలు రానివారి పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చేసిన తప్పిదాలకు విద్యార్థులను బాధ్యులను చేసి వారి జీవితాలతో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయాల అధికారులు తక్షణమే స్పందించి నిలిపివేసిన 117కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలనీ, లేని పక్షంలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు గణేష్, శ్రీ చందన, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు పెరియార్, చారి, శ్రీజ, సౌమ్య, నాగరాజు, వంశీ, పృధ్వీ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్న కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురులబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గ్రామస్తులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బొల్లం రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్, మిట్టపల్లి సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్ గౌడ్, కిన్నెర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణుదాసు వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, ఇస్తారి, ఇజిగిరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్మల పేర్లు శ్రీకాంత్, ఆసిఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి మెపా శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరంగల్–ఖమ్మం–నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డిని గురువారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు తాళ్ల రవి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** శనగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి బ్యాగ్ తో అనుమానాస్పదంగా కనిపించగా అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతడిని విచారించగా అతడి పేరు బరున బరడ్ ( 25) బడఖరిడ, బానే మండలం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడి తేలింది. ఒడిశా నుంచి గోపాల్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు 10.102 కేజీ ల గంజాయిని కొని దానిని సూరత్ లో అధిక ధరకు అమ్ముటకు విజయవాడ మీదుగా వెళుతుండగా మహబూబాబాద్ వద్ద ట్రైన్ లో పోలీసులు తనిఖీ చేస్తున్నారని భయపడి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి తొర్రూరు మీదుగా వరంగల్ వెళ్లుటకు గుర్తు తెలియని ఆటో ఎక్కగా బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 10 కేజీల 102 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రూరల్ సీఐ పి.సర్వయ్య నిందితుడిని రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న రూరల్ సీఐ పి.సర్వయ్య, రూరల్ ఎస్ఐ దీపిక, సిబ్బందిని జిల్లా ఎస్పీ పత్యేకంగా అభినందించారు.

# బలవంతపు భూసేకరణ ఆపివేయాలి



**వరంల్ వాయిస్, వరంగల్ :** మామునూరు విమానాశ్రయం పునర్నిర్మాణం కోసం గత రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు నక్కలపల్లి, దూబగుంట, గుంటూరు పల్లి గ్రామాలలో చేపట్టే బలవంతపు భూసేకరణ ఆపేయాలని, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు, రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాస్తవానికి మూడు గ్రామాల గ్రామసభలు జరిపి వారి అనుమతి తోటే భూసేకరణ జరగాల్సి ఉండగా ఈ విధానం రెవెన్యూ అధికారులు పాటించలేదు. జిల్లా మంత్రి భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం జరిపి భూమికి బదులు భూమి ఇస్తామని హామీ ఇచ్చారు కానీ, లిఖితపూర్వకంగా ఇవ్వలేదు. మళ్లీ ఇప్పుడు భూములు ఇవ్వలేమని నష్టపరిహారం మాత్రమే ఇస్తామని ప్రకటించారు. ఈ విధానం 2013 భూ సేకరణ చట్టానికి వ్యతిరేకమైనదన్నారు. ఒకపక్క ప్రభుత్వం రైతులను మభ్యపెట్టుకుంటూనే విమానాశ్రయ విస్తరణ కోసం భూసేకరణ చేస్తున్నది. ఈ మూడు గ్రామాల ప్రజలు దాదాపు 253 ఎకరాల వ్యవసాయ భూమి కోల్పోతున్నారు. ఇందులో గాడిపెల్లి చెరువు కూడా పోతున్నందువల్ల పోయిన భూమి పోగా మిగిలిన భూమికి చెరువు నీరు లేకుండా అవుతున్నది. విమానాశ్రయం కోసం జరిగే స్థల సేకరణలో వరంగల్ నుంచి నెక్కొండకు పోవు రోడ్డు మార్గం మూతపడుతున్నందున గుంటూరు పల్లి నుంచి వరంగల్ కు రావడానికి ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ రెవెన్యూ అధికారులు ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేశారు. ఈ మూడు గ్రామాల ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, భూములు కోల్పోవడం వల్ల తమ వారసత్వ కుటుంబాలకు జీవనోపాధి లేకుండా అవుతుందని, మిగులు భూములకు కూడా మార్కెట్ ధరలు తగ్గుతాయి. దీని మూలంగా ఈ మూడు గ్రామాల ప్రజలు భారీగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి భూములు కోల్పోయిన రైతులతో గ్రామసభలు ఏర్పాటు చేసి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం, ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు న్యాయం చేసేందుకు రెవెన్యూ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# హక్కులకై మహిళలు సంఘటితం కావాలి




- 8న మహిళా దినోత్సవం విజయవంతం చేయండి
- బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజాదేవి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ మహిళా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి మాట్లాడుతూ ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు హనుమకొండ, వడ్డేపల్లి రోడ్డు, కనకదుర్గ కాలనీ వైష్ణవి బ్యాంకట్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ఉత్తమ మహిళలను మెమొంటో, శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి, విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుంచి బీసీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభరాణి, జిల్లా బీసీ మహిళా నాయకురాలు బూర్గుల ప్రమదాదేవి, పర్స హైమ, సూర స్రవంతి, నాయిని సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ టాలెంట్ టెస్ట్ మండల విజేతగా నేరెళ్ల వంశీ




**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ విజేతల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంగానే ప్రతి సంవత్సరం టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల ఆశయాలను గురువుల ఆధ్వర్యంలో చదువుకొని పైకెదగాలని అన్నారు. సమాజంలోని సామాజిక రుగ్మతలకు అసమానతలకు వ్యతిరేకంగా వాటి పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న శారద హైస్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీకి, రెండవ బహుమతి మల్కాపేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థి కే శ్రీజలకు శాలువాతో సత్కరించి ఎగ్జామ్ ప్యాడ్, షీల్డ్ ను బహూకరించారు. అలాగే పాఠశాల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎల్ సిరి, ఎస్ ఆర్ స్కూల్ టి.దీప్తి, గర్ల్స్ హైస్కూల్ కీర్తన, ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ ఎం.త్రివేణి, శారదా స్కూల్ షేక్ హసన్, బాయ్స్ హైస్కూల్ రవితేజ, బాలాజీ స్కూల్ నుంచి జి.సాయి ధృతి, చైతన్య స్కూల్ నుంచి రక్షితలను గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ మధు చేతుల మీదుగా అలాగే పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్, షీల్డ్ లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, అలాగే ఉపాధ్యాయులు పుష్ప, రమాదేవి, సాంబయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల స్వరూప, సంపత్ దంపతుల కుమారుడు వినయ్ 9వ సంవత్సర జ్ఞాపకార్థం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సంపత్–స్వరూప దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి సన్మానం




**వరంగల్ వాయిస్, నడికూడ :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిని నడికూడ మండల శాఖ తరపున హనుమకొండలోని జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా హనుమకొండ జిల్లా పీఆర్టీయూ భవనానికి వచ్చిన సందర్భంలో పీఆర్టీయూ నడికూడ మండల శాఖ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను, అపరిష్కృతంగా ఉంటున్న ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పింగిళి శ్రీపాల్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నన్నే సాబ్, బేబీ రాణి పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర వెంకటేశ్వర్లు కూతురు వివాహం తొర్రూరులోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరూలను రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పోనుగోటి సోమేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కుర్ర శ్రీనివాస్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టరేషన్ ప్రమాణాలు పాటించాలి

## మేయర్ గుండు సుధారాణి




వరంగల్ వాయిస్, వరంగల్ : ఫిల్టరేషన్ ప్రమాణాలు పాటిస్తూ నీటి శుద్ధీకరణ చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకతీయ ఫిల్టర్ బెడ్ (కేయూసీ) ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా శుద్ధీకరణ తీరును ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటి శుద్ధీకరణ కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని, నీటి వృధాను నివారించడానికి ఎప్పటికపుడు లీకేజీలను అరికడుతూ ప్రణాళికా బద్దంగా నీటి సరఫరా జరగాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు మహేందర్, మాధవి లత, సంతోష్ బాబు, డీఈ రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో బీజేపీ విజయోత్సవాలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బీజేపీ ఎమ్మెల్సీ ఘన విజయాన్ని సాధించాయి. ఈ సందర్భంగా తొర్రూరు అర్బన్, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్అండ్ బీ సెంటర్ లో బాణసంచా కాల్చి డప్పులతో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పి.శ్రీమాన్, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు రచ్చ కుమార్, గట్టు రాంబాబు, అలిసేరి రవిబాబు, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మంగళపల్లి యాకయ్య, దేవరకొండ విష్ణు వర్ధన్, కొండ యాకయ్య, గడ్డల శేఖర్ చెన్నోజు విజయ్ కుమార్, గుండా సురేష్, గట్ల భరత్, నూకల నవీన్, జలగం రవి, పప్పిశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, నర్కుటి చలపతి, బానోత్ తేజస్, బండి శ్రీను, మహేష్, ధరవత్ రాజశేఖర్, జగదీశ్, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సోనబోయిన సతీష్‌కు ఎంఫిల్ పట్టా



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన సోనబోయిన సతీష్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞానపీఠం వరంగల్ ప్రాంగణం నుంచి ఎంఫిల్ పట్టా అందుకున్నారు. ఈ మేరకు వరంగల్ జానపద గిరిజన విజ్ఞానపీఠం నుంచి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో "ముదిరాజుల వృత్తి జీవన విధానం అంశంపై సోనబోయిన సతీష్ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముదిరాజ్ కులం నుంచి ఎంఫిల్ పట్టాను సాధించిన ఎకైక వ్యక్తిగా నిలిచినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. తన పరిశోధన కొనసాగించడంలో పట్టా పొందడంలో సహకరించిన ఆచార్య భట్టు రమేష్ కు, జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావుకు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం వెంకన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# అత్యాధునిక వసతులతో విజేత ఇన్ లగ్జరీ కాంప్లెక్స్



## ■ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అత్యాధునిక వసతులతో నిర్మితమైన విజేత ఇన్ లగ్జరీ సీహెచ్ఆర్ఆర్ సముదాయాన్నిమహబూబాబాద్ ఎమ్మెల్యే డా.బి. మురళీ నాయక్ ప్రారంభించారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్డులోని చాపల రంజిత్ రెడ్డి కాంప్లెక్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళినాయక్, డా.చాపల రంజిత్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు జయంత్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ ప్రజలకు విజేత ఇన్ లగ్జరీ రూమ్స్ అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హైదరాబాద్ సిటీని తలపించే రీతిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూమ్స్ ఉన్నాయన్నారు. ఇక్కడికి వచ్చే టూరిస్టులకు, వీఐపీలకు స్పెషల్ సూట్స్ కూడా ఉపయోగపడతాయని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో డా.ప్రమోద్ రెడ్డి, డా.జగన్మోహన్ రావు, డా.అన్నపూర్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు, గోనె శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని ఒప్పుకోలేకనే తప్పుడు ఆరోపణలు

## ➲ బీజేపీ నేత కుందూరు మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట:** ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయాన్ని సాధించిన తర్వాత, కాంగ్రెస్ పార్టీ షాక్ నుండి తేరుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తోంది అని బీజేపీ నేత కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. ఓటమిని అంగీకరించలేక కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అందుకే ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు కాంగ్రెస్‌ను తిరస్కరించి బీజేపీకి మద్దతు ప్రకటించారని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2025 బడ్జెట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మధ్య తరగతి కుటుంబాలకు 12 లక్షల రూపాయల వరకు ఆదాయపు పన్ను మినహాయింపులు కల్పించారని, దీనివల్ల ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు బీజేపీ వైపు మొగ్గుచూపారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నడుం బిగించిందని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పసుపు బోర్డు, మామునూరు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని మహేందర్ రెడ్డి వివరించారు. ప్రజలు కేంద్ర ప్రభుత్వ యత్నాలను గుర్తించి బీజేపీకి మద్దతుగా నిలిచారని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేలా ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. టీఆర్ఎస్‌తో కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు చేసుకుంటోందని, కానీ బీజేపీ ఎలాంటి రాజీలకు ఆస్కారం ఇవ్వదని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే వారు పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలే ఉంటారని, అమ్ముడు పోయే నాయకులకు పార్టీ అవసరం లేదని ఆయన తేల్చిచెప్పారు. తప్పుడు ఆరోపణలను కాంగ్రెస్ మానుకోకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వారిని తగిన విధంగా తిప్పికొడతారని మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రతి పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తాం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రామ గ్రామాన సంస్థాగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అన్నారు. గురువారం బీసీ ఆజాది మహిళా ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా హసన్ పర్తి మండలం, ఎరగట్టు గుట్ట గ్రామానికి చెందిన మోడం కవిత, హనుమకొండ జిల్లా బీసీ మహిళా ఫెడరేషన్ ఆర్గనైజర్ సెక్రెటరీగా చిదురాల సరస్వతి, బీసీ ఆజాది మహిళా ఫెడరేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షురాలిగా బుర్ర రమాదేవి, బీసీ ఆజాది మహిళా ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా పావుశెట్టి లక్ష్మిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది మహిళా ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు మోడం కవిత మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం కల్పించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కు, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామన్నారు. సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి జినుకాల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో ఆయన బోళా శంకరుడు. విధి నిర్వహణలో ఘనాపాటి. ఉద్యోగపరంగా పనికే మొదటి ప్రాధాన్యతను ఇచ్చే ఆయన ప్రతీది వివేకంతో ఆలో చించి నిర్ణయం తీసుకుంటారు. ప్రభుత్వ నియమ, నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించే ఆయనే.. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) **ఎరమాద వెంకట్ రెడ్డి.** సాధారణంగా జిల్లా ఉన్నతాధికారుల్లో ఉండే 'అహం' ఆయనలో మచ్చుకు కనిపించదు. మనసులో, మాటలో అంతా మంచితనమే! పట్టుదల, క్రమశిక్షణ ద్వారా ఆయన పైకి వచ్చిన అధికారి. ఎవరిని నొప్పించకుండా సున్నితంగా మాట్లాడతారు. ప్రభుత్వ అధికారులతోనైనా, సామాన్య ప్రజలతోనైనా అందరితో చాలా కడివిడిగా ఉంటారు. జరగని పనులకు హామీలు ఇవ్వడం, కలెక్టరేట్ కు వచ్చే వారిని తన చుట్టూ తిప్పుకుంటూ ఉండడం ఆయన పనితీరులో కనిపించదు. తాను జిల్లా అదనపు కలెక్టర్ ను అన్న దర్పం ఆయనలో లేదు. రెవెన్యూ శాఖలో జెంటిల్ మెన్ గా పేరు గడించిన వెంకట్ రెడ్డి నేటి యువ ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆదర్శం.





# వివేకవంతుడు

# ఎరమాద వెంకట్ రెడ్డి





గడ్డం కేశవమూర్తి

- **పనికే మొదటి ప్రాధాన్యత**
- **ఉద్యోగులకు స్ఫూర్తి ప్రదాత**
- **పేద ప్రజలకు భరోసా**
- **ఉత్తమ సేవలకు వరించిన అవార్డులు**

1969 మే 12న నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామంలో ఎరమాద పుష్పలత, కృష్ణారెడ్డి దంపతులకు వెంకటరెడ్డి జన్మించారు. తండ్రి గ్రామ పట్వారీగా ఆ తర్వాత జూనియర్ అసిస్టెంట్ గా పని చేశారు. వీరి అన్న నరేందర్ రెడ్డి (లేట్) ప్రభుత్వ టీచరుగా పనిచేస్తూ 26 జనవరి రోజు గుండెపోటుతో మరణించారు. తమ్ముడు అరుణాకర్ రెడ్డి ఇంజినీరింగ్ చేసి నీటిపారుదల శాఖలో డీఈగా పనిచేస్తున్నారు. అక్క సుకన్య హైదరాబాదులో స్థిర నివాసం ఉంటున్నారు. వెంకట్ రెడ్డికి కబడ్డీ, షటిల్ ఆటల్లో మంచి ప్రావీణ్యం ఉంది.1996 మే 11న మిర్యాలగూడ మండలం దొండవారి గూడకు చెందిన విద్యావంతురాలు మృదులను వెంకటరెడ్డి వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్దకూతురు అనుజ్ఞ హైదరాబాద్ లో ఎండీ (రేడియాలజీ) చేస్తుండగా, చిన్న కూతురు నిఖిత అమెరికాలోని టెంపుల్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సు చదువుతోంది.

## విద్యాభ్యాసం..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ చోట్ల వెంకట్ రెడ్డి విద్యాభ్యాసం కొనసాగింది. వీరి స్వగ్రామంలో పాఠశాల లేకపోవడంతో అమ్మమ్మ, తాతయ్యలు పార్వతమ్మ-పాపిరెడ్డి గ్రామమైన నర్మెటలో ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు చదివారు. నాలుగో తరగతి నుంచి ఏడో తరగతి వరకు పోచంపల్లిలో, ఎనిమిది, తొమ్మిది తరగతులను బొట్టుగూడలో, పదో తరగతి, ఇంటర్మీడియట్ లను నల్గొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. నల్గొండలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో డిగ్రీ, వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ (హిస్టరీ) కోర్సులను పూర్తి చేశారు. వరంగల్ న్యాయ కళాశాలలో అడ్మిషన్ పొంది ఏడాది తర్వాత వదిలేశారు.

## ఉద్యోగ ప్రస్థానం..

వెంకట్ రెడ్డి ఉన్నత చదువులు పూర్తికాగానే .. నల్గొండలో తాను చదువుకున్న నాగార్జున డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా కొంతకాలం పనిచేశారు. ప్రైవేటు లెక్చరర్ గా పనిచేస్తూనే, పోటీ పరీక్షలు రాశారు. 1995లో గ్రూప్-2 సాధించడంతో రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం లభించింది. నల్గొండ జిల్లాలో ఏడాది పాటు ఆయన శిక్షణ పొందారు. 1996 జులై 28న మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో సూపరింటెంట్ గా జాయిన్ అయ్యారు. నాలుగేళ్లు అక్కడ పనిచేసిన పిదప ప్రమోషన్ పొంది 1999 డిసెంబర్ నుంచి 2003 వరకు మట్టంపల్లి ఎమ్మార్వోగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత హలియా, మర్రిగూడ మండల రెవెన్యూ అధికారిగా విశిష్ట సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. అనంతరం నల్గొండలో ల్యాండ్ రిఫార్మ్స్ విభాగంలో ఏవోగా పని చేశారు. 2012లో డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది దేవాదుల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా భువనగిరికి బదిలీపై వెళ్లారు. కొంతకాలం అక్కడ పని చేసిన పిదప 2013 జూన్ లో జనగామ ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టారు. 2018 నవంబర్ లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది భువనగిరి డీఆర్ఓగా విధులు నిర్వర్తించారు. 2020లో అడిషనల్ కలెక్టర్ గా ప్రమోషన్ పొంది హైదరాబాద్ లోని యూఎల్ సీలో 2022 వరకు పనిచేశారు. 2023 జులైలో సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ గా ఏడాది పాటు సేవలందించారు. 2024 మార్చ్ 2 నుంచి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## నిరాడంబరుడు..

నిరాడంబరతకు వెంకట్ రెడ్డి నిలువెత్తు నిదర్శనం. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరితోనూ స్నేహం చేస్తారు. రెవెన్యూ శాఖా పరంగా వ్యూహరచన నిపుణుడు. చిన్నతనం నుంచే సమాజానికి ఏదో చేయాలనే తపన కలిగిన ఆయన ఆత్మవిశ్వాసంతో పని చేస్తూ ,ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. దేవాదుల కాలువలకు భూసేకరణ చేయడంలో సఫలమయ్యారు. విద్యార్థినీలకు స్వీయ రక్షణ ఇప్పించి గిన్నిస్ బుక్ లో మహిళలకు చోటు సంపాదించేలా కృషి చేశారు. సమాజ హితమే తన అభిమతంగా ఆయన పనిచేస్తున్నారు. మొదటి నుంచి డ్యూటీకి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్లే వెంకట్ రెడ్డి అందరివాడుగా పేరు గడించారు.

## తనదైన ముద్ర..

జిల్లాలో కలెక్టర్ తర్వాత రెండో స్థానంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో పాల్గొంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అందిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తున్నారు. అలాగే రెవెన్యూ, సివిల్ సప్లై కి సంబంధించిన వ్యవహారాలను ఆయన ముందుండి నడిపిస్తున్నారు. జిల్లాలో సమగ్ర కుల సర్వే విజయవంతంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వసతి గృహాలు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. అంతేగాక వాటిలో రాత్రి పూట బస చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు హెచ్చరికలు చేస్తున్నారు. విద్యార్థులు రాసే పోటీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించారు. ముఖ్యంగా బాలల సంరక్షణ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రేషన్ షాపుల్లో ఆకస్మిక తనఖీలతో పాటు, భూ ఆక్రమణలపై కొరడా ఝులిపించారు. రైతు సమస్యల పరిష్కారంలో ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడమే గాక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. రెవెన్యూ శాఖలో డీటీ స్థాయి నుంచి అడిషనల్ కలెక్టర్ స్థాయి వరకు వివిధ స్థాయిల్లో వెంకటరెడ్డి పనిచేయడం వల్ల ఆ శాఖపై తనదైన ముద్రను వేసుకున్నారు.

## వరించిన అవార్డులు..

సౌమ్యుడిగా పేరు గడించి ప్రజల మన్ననలు పొందిన ఎరమాద వెంకట్ రెడ్డి అనేక అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు. 2006లో హాలియా మండల రెవెన్యూ అధికారిగా విశిష్ట సేవలు అందించినందుకు అప్పటి జిల్లా కలెక్టర్ ముద్దసాని పురుషోత్తం రెడ్డి ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందజేశారు. జనగామ ఆర్డీవోగా విశేష ప్రతిభ కనబరిచినందుకు అప్పటి ఉమ్మడి వరంగల్ కలెక్టర్ జి.కిషన్ ప్రశంసా పత్రం అందజేశారు. 2024 జనవరి 26 న సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఉత్తమ అడిషనల్ కలెక్టర్ గా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే రెడ్ క్రాస్ తో పాటు పలు రిజిస్టర్డ్ స్వచ్ఛంద సంస్థల నుంచి అనేక సత్కారాలు పొందారు.













# ప్రభుత్వ స్కూల్స్.. ఇక పీఎంశ్రీ



- కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రతి స్కూల్ కు 25 ట్యాబ్ లు
- తద్వారా మెరుగైన విద్య
- సత్ఫలితాలిస్తున్న నూతన పథకం

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** విద్యాబోధనలో నూతన హంగులు సంతరించుకుంటున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాల స్థాయిలో సర్కార్ బడులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సర్కార్ విద్యాలయాల అభ్యున్నతికి ప్రభుత్వం పీఎంశ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా) పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఈ పథకానికి ఎంపిక చేసింది. ఇందులో పిల్లలకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే విద్యాలయాల్లో పలు అంశాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా అధునాతన విద్యాబోధన కనుగుణంగా ట్యాబులను అందజేశారు. ఎంపిక చేసి ప్రతి పాఠశాలకు 25 చొప్పున అత్యాధునిక ట్యాబ్ లను అందజేశారు. మానుకోట జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ ప్రప్రమదంగా డోర్నకల్ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈ ట్యాబ్ లతో పిల్లలకు పరిశోధనలు ఆయా విషయాలపై పూర్తిస్థాయిలో ఆన్లైన్ వేదికగా తరగతుల నిర్వహణ చేపట్టనున్నారు. సబ్జెక్టుపై పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. పీఎంశ్రీ కింద సరఫరా చేసిన ట్యాబ్ లతో పిల్లలకు మెరుగైన విద్య అందుతుందని డీఈవో చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 2020లో ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు ట్యాబులు అందించాలని నిర్ణయించారు. ప్రస్తుతం పాఠశాలలో సాంకేతికతను ఉపయోగించి విద్యార్థుల చదువులు ఉన్నతంగా కొనసాగించేలా ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ బోధనను ఎంపిక చేసి వాటిలో అమలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలో దృశ్య బోధన అమలవుతోంది. మన ఊరు మనబడి పథకం కింద రెండేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలకు ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్పీఐఎఫ్పి) లను ప్రభుత్వం సమకూర్చింది. అధునాతన సాంకేతికతను ఉపయోగించుకొని తెరపైనే పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఈ అంశాలను నేరుగా ట్యాబ్ లలో చూసుకునేలా సాధన చేసేలా ఉండేందుకు విద్యార్థులకు వాటిని సమకూర్చుతున్నారు. 8,9,10 తరగతిలో విద్యార్థులకు టాబుల ద్వారా బోధించి సందేహాలు నివృత్తి చేయనున్నారు.

### పీఎంశ్రీతో ప్రయోజనాలు..

పీఎంశ్రీ పథకం కింద ఒక్కో పాఠశాలకు ఏడాదికి రూ.46 లక్షల చొప్పున ఐదేళ్ల పాటు నిధులు మంజూరు చేస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం మంజూరు చేస్తుంది. ఈ నిధులతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పాఠశాల ఆవరణలోనే కూరగాయలు సాగు చేసి వాటినే పిల్లల భోజనానికి ఉపయోగిస్తారు. ప్రయోగశాలలు, ఇంటర్ నెట్, డిజిటల్ బోధన సౌకర్యాలు కల్పిస్తారు. ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడంతో పాటు డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానాలు, విద్యార్థుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచేందుకు కృషి చేస్తారు.




### కార్పొరేట్ స్థాయిలో విద్య..

**- రవిందర్ రెడ్డి, డీఈఓ, మానుకోట**



పీఎంశ్రీ పథకం అమలు చేస్తే జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి. విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. విద్యార్థులు చదువుతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంట్ లో తర్ఫీదు ఇచ్చేందుకు ఈ పథకం దోహదపడుతుంది. మహబూబాబాద్ జిల్లాలో పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేయబడిన విద్యార్థులకు ట్యాబులు అందించి బోదన సాగించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఉన్నధికారులు నుంచి ఆదేశాలు రాగానే పూర్తి స్థాయి ట్యాబులను పంపిణీ చేస్తామని వీటితో బోధన సులువు అవుతుంది.

# నోరు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుంది

- నోటి పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా 2కే రన్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన 2కే వాకథాన్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించిన వాక్ లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నోరు బాగుంటే ఆరోగ్యం బాగుంటుందన్నారు. నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చన్నారు. అనారోగ్యాల ముప్పును కూడా తగ్గించవచ్చని తెలిపారు. నోటి పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నోటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. దంత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డెంటల్ వైద్యులను ఎంపీ అభినందించారు. గ్రామీణ స్థాయిలో దంత సమస్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐడీఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జయసింహ రెడ్డి, వరంగల్ ఐడీఏ సెక్రెటరీ వేణుయాదవ్, డాక్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ కార్తిక్, డాక్టర్ నరేష్, ఇతర డెంటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే మహిళా సాధికారత

**కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, కేయూ :** విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. మహిళలు వివిధ పదవుల్లో సమర్ధవంతంగా రాణించగలుగుతున్నారన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం ఉదయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు మహిళా దినోత్సవ సంబురాల్లో ముఖ్య అతిథిగా వీసీ ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రసంగించారు. మహిళా అన్ని రంగాల్లో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అవుతుందని వీసీ ప్రతాప్ రెడ్డి అన్నారు. విశిష్ట అతిథిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మల్టీ టాస్కర్స్ అన్నారు. మహిళలు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలన్నారు. విజయానికి షార్ట్ కట్స్ లేవు అని గుర్తు చేశారు. తెలివితేటలను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. విజయ పథాన్ని ఎంజాయ్ చేయాలన్నారు. తల్లితండ్రులను మరువవద్దని అన్నారు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారతీయ యువత ఉందన్నారు. భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. విజయం ఒక మానసిక స్థితి అని అన్నారు. గౌరవ అతిథిగా విచేసిన పాలక మండలి సభ్యులు డాక్టర్ బి.రమ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థిరత్వం ముఖ్యం అన్నారు. టెక్నాలజీ అబివృద్ధి క్రమంలో చాల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మేహి



మాట్లాడుతూ శ్రామిక వర్గాల పోరాట పలితమే మహిళా దినోత్సవం అన్నారు. సంఘటితంగా స్త్రీ వాద హక్కులను పరిరక్షించుకోవాలి అన్నారు. మహిళలు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.స్వప్న కన్వీనర్ గా వ్యవహరించగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com